కమ్యూనిస్టు అభ్యర్థుల పరిచయం

శ్రీ ఐ సదాశివన్
(అనంతపురం లోక్‌సభస్థానం)

అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా లోక్‌సభకు పోటీచేస్తున్న శ్రీ ఐదుకిల్లు సదాశివన్ ఆ జిల్లాలో మొట్టమొదటనుండీ జాతీయ ఉద్యమంలోనూ, సంఘసంస్కరణ ఉద్యమాల్లోనూ పాల్గొంటూ వచ్చిన ప్రముఖులు

ఆయన 1914 లో జన్మించారు

కాంగ్రెసు డీప్ అన్ని ఉద్యమాల్లోనూ - 1930, 32, 40, 42 సంవత్సరాల్లో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు 1933 లో జైలునుండివిడుదలైన తరువాత శ్రీ సదాశివన్ బందరు జాతీయ కళాశాలలో రెండేండ్ల పాటు చదువుకొన్నారు

1933 నుండీ గాంధీజీ ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొంటూ అంతిపురంలో హరిజన హాస్టల్‌ను స్థాపించి దానిని ఆదర్శవంతంగా నిర్వహించారు కొంతకాలం ఆయన జిల్లా హరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శిగా పని చేశారు

శ్రీ సదాశివన్ అనంతపురంజిల్లాలో కాంగ్రెసు ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్రను నిర్వహించారు కాంగ్రెసుసందేశాన్ని జిల్లాలో శ్రీ సదాశివన్ తీసుకొని వెళ్ళగలిగిన్నిగ్రామాలకు మరొక కాంగ్రెసువాడ తీసుకెళ్ళలేదని ప్రతీతి కొంతకాలం ఆయన జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగా పని చేశారు 1936 నుండి 45వరకూ రాష్ట్ర కాంగ్రెసుసంఘసభ్యులుగా వున్నారు

శ్రీ సదాశివన్ అనంతపురం జిల్లా యువజనసంఘం స్థాపకుల్లో ఒకరు

కాంగ్రెసులో ప్రధానమైనబాధ్యతలను నిర్వహించుకూడా వుండగానే శ్రీ సదాశివన్‌కు శ్రీ సుందరయ్యగారితో పరిచయం మేర్పడి మార్క్సిజం వైపుకు మరలారు దేశానర్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించుతూ మార్క్సిస్టు సాహిత్యం చదివి కమ్యూనిజం వైపుకు మరలిన శ్రీ తరిమెల నాగిరెడ్డి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగార్లు అనంతపురం తిరిగిరాగానే వారితో కలసి శ్రీ సదాశివన్ జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణానికిపూనుకొన్నారు

1934 లోనూ, 44 లోనూ రాయలసీమ కరువు బాధితుల సహాయార్థమై త్రాగునీరు నివారణ కమిటీలు స్థాపించి కృషి చేశారు

రెండో ప్రపంచ యుద్ధకాలంలో ప్రభుత్వ దమన నీతి మూలంగా కొంతకాలం రహస్యంగాపనిచేశారు ఆకాశవాణి" అనే సిల్లోస్టులు రహస్య పత్రికను గడుపుతూ పట్టుపడ్డారు దానికి కేసుపెట్టి 18 మాసాలు జైలుశిక్షవిధించారు

కమ్యూనిస్టుపార్టీలో చేరిన తరువాత జిల్లాలో రైతు ఉద్యమాన్ని నిర్మించడంలో శ్రీ సదాశివన్ ప్రధానపాత్రను నిర్వహించారు

1957 లో శాసన మండలికి ఎన్నికయ్యేంతవరకూ జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా బాధ్యతలను నిర్వహించారు

ప్రస్తుతం ఆయన శాసన మండలిలో తన బాధ్యతలను నిర్వహించుతూనే వ్యవసాయ కార్మికులను వారి సంఘాల్లో సంఘటితపరచి, వారి కోర్కెలను సాధించడానికిప్రధానంగా కేంద్రీకరించి పనిచేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులుగా వున్నారు

శ్రీ సదాశివన్‌కు తెలుగు, కన్నడం, తమిళం, హిందీ,ఇంగ్లీషుభాషల్లో మంచి ప్రవేశంవుంది

సంవత్సరాల తరబడి తదేక దీక్షతో దేశస్వాతంత్ర్యంకోసం, ఆ తరువాత కష్టజీవుల రాజ్యస్థాపనకోసం కృషి చేస్తున్న శ్రీ సదాశివన్ జిల్లాలో రాజకీయ అభిప్రాయభేదాలతో నిమిత్తంలేకుండా అందరి గౌరవాభిమానాలను మెండుగా చూరగొంటున్న ప్రజానాయకుడంటే ఏ మాత్రం అతిశయోక్తికాదు

శ్రీ మండల వెంకటస్వామి
[బందరు లోక్‌సభాస్థానం]

బందరు పార్లమెంటరీ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటుతో స్వతంత్ర అభ్యర్థిగా లోక్‌సభకు పోటీచేస్తున్న శ్రీ మండల వెంకటస్వామిగారు 1919 లో జన్మించారు మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో చదివి పట్టభద్రులయ్యారు

1942 లో మద్రాసు ప్రభుత్వ సెక్రటేరియట్‌లో ఉద్యోగంచేస్తూ బ్రిటిష్ ప్రభుత్వ దమన నీతికి నిరసనగానూ, ప్రజలపట్ల ప్రభుత్వ ఉద్యోగులు చూపే నిర్లక్ష్యానికి అసమ్మతిగానూ 1944లో తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు

ఆ తరువాత లా కాలేజీలో చేరి చదువుకొంటూ, ప్రజాసేవ చేయాలనే అభిలాషతో చదువు పూర్తిచేయకుండానే కాలేజీ వదలి వచ్చారు 1952 నుండి యువజన కాంగ్రెసులో పని చేస్తూ కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యులుగా వున్నారు

1955 రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో ఆ కమిటీలోని అధికార కాంగ్రెసు అవలంబించిన ముఠా చర్యలను వ్యతిరేకించి కాంగ్రెసు సభ్యత్వాన్ని ఒదులుకున్నారు అప్పటినుండీ గ్రామోద్యోగ సంఘాధ్యక్షులుగా వుండి గ్రామోద్యోగుల కోర్కెల కొరకు ప్రధానంగా రాష్ట్ర వ్యాప్త సమ్మె జరిపించి గ్రామోద్యోగుల కష్టాలకు ఉచిత విద్యా వైద్య సౌకర్యములు, దినభత్యము మొదలగు హక్కులు సాధించుటకు కృషి చేశారు

తరువాత కృష్ణాజిల్లా దివితాలూకా తలగడదీవి పంచాయతీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు గ్రామాభ్యుదయం కోసం కృషిచేయుటకు పంచాయతీలలోను, బ్లాకులోను, ప్రజాస్వామికవాదులంతాకలసి కృషి చేయాలనే ధ్యేయముతోను అధికార కాంగ్రెసు

లోని ముఠాతత్వమును వ్యతిరేకించుకున్నూ, దివిసీమలోని కమ్యూనిస్టుపార్టీ తదితర ప్రజాస్వామిక వాదులందరితోనూ కలసి దివిసీమ అభ్యుదయసమితి నిర్మాణము కుకృషిచేసి సమితిఅధ్యక్షులయ్యారు అభ్యుదయసమితి ఆధ్వర్యమున అవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు అంతరం కృష్ణాజిల్లా పరిషత్తు ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి అధికార కాంగ్రెసు అభ్యర్థిని వోడించి పరిషత్తు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు

వెంకటస్వామిగారు ప్రజాస్వామిక వాదులు అభివృద్ధి కాముకులందరితో కలసి అవనిగడ్డ పంచాయతీ సమితిలోను, కృష్ణాజిల్లాపరిషత్తులోను చేయు ప్రజాసేవ గిట్టక అధికార కాంగ్రెసు ముఠా కుట్రలనేకంగా పంచాయతీ అధ్యక్షులు కొందరిని బెదిరించి, చట్ట వ్యతిరేక దర్యాప్తులు చేయుటవలన రద్దుచేయబడిన పంచాయతీ అధ్యక్షుల కాలాన్ని పొడిగించి, శ్రీ వెంకటస్వామి గారిపై విశ్వాసరాహిత్య తీర్మానము పెట్టి అందుకు అనుకూలంగా వోటుచేయించి పంచాయతీ సమితి అధ్యక్ష దవినుండి నిరంకుశంగా తొలగించారు



శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు
[ఏలూరు పశ్చిమగోదావరి]

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుపార్టి అభ్యర్థిగా శాసనసభకు పోటీ చేస్తున్న శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు విద్యార్థి దశనుండీ అభ్యుదయభావాలుగలవారు

ఆయన 1937 సంవత్సరంలో రాజమండ్రి ఆర్ట్సు కాలేజీలో చదువుతూ రాజకీయాల్లో ప్రవేశించారు

1937 సంవత్సరంలో కాంగ్రెస్ ఉద్యమంలో వాలంటీర్ గాపనిచేశారు

1938 కాంగ్రెస్ పోమీల వ్యవహారంతో సంబంధం పెట్టుకొని పని చేసిన సభల వలంటీరుగా వుంటూ, ఆంధ్రప్రజలకు ప్రజాసేవ గిట్టక అధికార కాంగ్రెసు ముఠా కుట్రలనేకంగా పంచాయతీ అధ్యక్షులు కొందరిని బెదిరించి, చట్ట వ్యతిరేక దర్యాప్తులు చేయుటవలన రద్దుచేయబడిన పంచాయతీ అధ్యక్షుల కాలాన్ని పొడిగించి, శ్రీ వెంకటస్వామి గారిపై విశ్వాసరాహిత్య తీర్మానము పెట్టి అందుకు అనుకూలంగా వోటుచేయించి పంచాయతీ సమితి అధ్యక్ష దవినుండి నిరంకుశంగా తొలగించారు

1942 క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంలో సత్యాగ్రహం చేసి జైలుకు వెళ్ళారు 11 మాసాలు జైలు శిక్ష అనుభవించారు

జైలునుండి విడుదల అయిన తరువాత వరంగల్‌లోని ఆంజాంమిల్ వర్కర్సు యూనియన్‌లోను, ఆంధ్ర మహాసభలోను పనిచేశారు అదే సందర్భంలో వీరికి కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఏర్పడింది ఖమ్మంతాలూకా పాలేరు పట్టీలో ఆంధ్ర మహాసభ కార్యదర్శిగాను, కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరుగాను 1946 వరకు పనిచేసి ప్రజల ఆదరాభిమానాలను చూరగొని ఆంధ్ర మహాసభను గట్టి పునాదులపై నిర్మించారు

1945 లో ఖమ్మంజిల్లాలో జరిగిన తెల్దార్‌పల్లి ప్రజల వీరోచితపోరాటానికి నాయకత్వం వహించి అక్కడి జాగీర్దారుల నిరంకుశ దోపిడినిఅరికట్టటంలోను రైతులహక్కులను సాధించడంలోను సఫలత పొందారు

ప్రఖ్యాతిగాంచిన బండి పట్టాల కేసులో ఖమ్మం పోలీసులచే చిత్రహింసలకు గురిచేయబడ్డారు జైలుశిక్ష అనుభవించారు 1947 లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగాను, నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగాను తెలంగాణాలో జరిగిన సాయుధ తిరుగుబాటులో పాల్గొన్నారు

1952 లోను, 1957 లోను జరిగిన సాధారణ ఎన్నికలలో యిదే నియోజకవర్గంనుండి పోటీచేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు

గత పదిసంవత్సరములనుండి శాసన సభలో సభ్యులుగా ఉంటూ అన్ని సందర్భాలలోను ప్రజల దృక్పథాన్ని అనుసరించి చర్చలలో పాల్గొంటూ నిర్విరామంగా కృషిసల్పారు శాసన సభా కార్యక్రమంలో సమర్థులుగానూ, గట్టి వక్తగానూ అన్ని రాజకీయ పక్షాల వారిచేత గుర్తింపబడ్డారు

ఇల్లెందు తాలూకా రైతుసంఘ అధ్యక్షులుగా ఉంటూ కాలుదారి పోరాటాలను విజయవంతంగా నడిపారు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ సహాయ కార్యదర్శిగాను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులుగాను, ప్రదేశ్ సమితి సభ్యులుగాను పనిచేస్తున్నారు

ఈ నెలలోనే జరుగనున్న జనరల్ ఎన్నికల్లో వివిధప క్షాలతరపున అభ్యర్థులు నిర్ణయమై నామినేషన్లు దాఖలుచేయడం పూర్తి అయింది వివిధపార్టీల విధానాలు కార్యక్రమాలు కూడా మూలంగా ప్రకటించబడినాయి అయితే వాటిని ఆచరణలో అమలుజరపవలసిన అభ్యర్థుల గతచరిత్ర ఏమిటి? గతంలో వారు స్వాతంత్ర్య ఉద్యమంలోనూ సామాన్యప్రజల ప్రయోజనాలకోసం జరిగిన పోరాటాల్లోనూ సంఘ సంస్కరణ కార్యక్రమాల్లోనూ నిర్వహించిన పాత్రనుకూడా ప్రజలు తెలుసుకోవడం అవసరం అందువలన ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల, కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తున్న యితర అభ్యర్థుల జీవిత విశేషాలను క్లుప్తంగా పాఠకులకు వరుసగా అందజేస్తున్నాం

—సంపాదకవర్గం

జేసారు

1939 కమ్యూనిస్టుపార్టీలో చేరారు పత్రికా రచయితగా వివిధ పత్రికల్లో అనేక వ్యాసాలు, కథలూ వ్రాసారు హిందీ ఇంగ్లీషు, తెలుగుభాషల్లో ప్రతిభ సంపాదించారు పత్రికా రచయితగా చేయుప్రతిపత్తిలు సంపాదించాకొన్నారు

48 51 ంధ్రప్రభుత్వ నిర్బంధ కాలంలో కడలూరు, రాయచేలూరు, విశాఖ, జైళ్ళలో 23 ఏళ్ళకాలం జైటిన్యూగా నిర్బంధించబడినారు

ఏలూరు పట్టణంలో పైఎం కాన్ గ్రంథాలయ నిర్వాహకులుగా వుండి, గ్రంథాలయాభివృద్ధికి ఎంతో కృషి సల్పినారు

కార్మిక సంఘాల నిర్మాణంలో తమ కాలాన్ని వినియోగించుకూ, 22 సంవత్సరం నుంచీ జూట్ లేబర్ యూనియన్, కార్పెట్ వీవర్సు సొసైటీ, పొగాకు కార్మికుల సంఘాల్లో నిర్వాహకులుగా వున్నారు

1952 నుంచి రెండు దఫాలు మున్సిపల్ కౌన్సిలరుగా ఎన్నుకోబడి పట్టణ పురాభివృద్ధికి విశేష కృషి సల్పారు

1952 నుంచి పట్టణ కమ్యూనిస్టు కమిటీకి కార్యదర్శిగా వుంటూ పార్టీ నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించుతున్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య
(సత్తెనపల్లి గుంటూరుజిల్లా)

గుంటూరుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం నుండి కమ్యూనిస్టు పార్టీ తోడ్పాటుతో స్వతంత్ర అభ్యర్థిగా శాసన సభకు పోటీచేస్తున్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిది ఏండ్ల తరబడి ఎడతెగని సంకుల రాజకీయ జీవితం కాంగ్రెసు, కమ్యూనిస్టు ఉద్యమాలనుండి, గ్రంథాలయాల ఉద్యమం

వరకూ ఆంధ్రదేశంలో జరిగిన అభ్యుదయకర ఉద్యమాలన్నింటిలోనూ ప్రముఖపాత్ర, విరామ మెరుగని ప్రజాసేవ - ఇవీ శ్రీ వావిలాల సంపాదించుకొన్న ఆస్తిపాసులు

స్కూలులో చదివిండి సెకండ్ ఫారమే అయినా, శ్రీవావిలాల స్వయంకృషితో ఎంతో విజ్ఞానాన్ని సంపాదించారు 1929 నుండి 33 వరకు ఆంధ్రపత్రికి గోసహాయ సంపాదకులుగా పనిచేశారు 1926 35 సంవత్సరాల్లో విద్యార్థి, జ్యోతి పత్రికలకు సంపాదకుడుగా పని చేశారు అనేక పుస్తకాలను రచించారు

శ్రీ వావిలాల ఎన్న వయస్సులోనే దేశభక్తిని, ప్రజాసేవను అలవరచుకొన్నారు కాంగ్రెసు నడిపిన అన్ని ఉద్యమాల్లో పాల్గొన్నారు ఆ తరువాత కాంగ్రెసు సోషలిస్టుపార్టీలో చేరారు ఆపమ్మట కమ్యూనిస్టుపార్టీలో చేరి చాలకాలంపనిచేశారు కమ్యూనిస్టుపార్టీనుండి కారణాంతరాలవలన బయటకు వెళ్ళిపోయినా, పార్టీ కి మిత్రుడుగానేవుంటూ కార్మిక, కర్షక, తదితర ప్రజాఉద్యమాలన్నింటిలోనూ కమ్యూనిస్టులతో కలసి పాల్గొంటూనే వున్నారు.

స్వాతంత్ర్య, ప్రజాఉద్యమాల్లో గాచాపు పదిసార్లు జైలుకు వెళ్ళి సుమారు ఆరుసంవత్సరాలు జైలుశిక్షగాని, డిటెన్షన్‌నుగాని అనుభవించారు

1945 లో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా కొలిసారిగా శాసన సభకు పోటీ చేశారు

1952 లో శాసన సభకు ఎన్నుకోబడినప్పటినుండి నేటి వరకూ ఆయన శాసన సభల వలంటీరుగా వుంటూ, ఆంధ్రప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూనిరంతర కృషి సలుపుతున్నారు

శాంతి ఉద్యమంలో పనిచేస్తూ1952 వియన్నాలో జరిగిన ప్రపంచ శాంతి మహాసభకు ఏకైక ఆంధ్ర ప్రతినిధిగా వెళ్ళి పాల్గొన్నారు

దేశసేవకొరకు పెండ్లిని త్యజించిన భీష్ముడు శ్రీ వావిలాల

ప్రజలను చూసే శ్రీ వావిలాలకు పట్టరాని ఉత్సాహం ఆవేశాన్ని రేకెత్తించే ఉపన్యాసాలు చేయగలరు ఆంధ్రదేశ ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి ఒక్క ఉద్యమంలోనూ పాల్గొడం ఆయన ప్రత్యేకత ఒక్క మాటలో చెప్పాలంటే విరామ మెరుగని ప్రజాసేవకుడు శ్రీ వావిలాల.

శ్రీ కె యల్ నర్సింహారావు
[ఇల్లెందు - ఖమ్మంజిల్లా]

ఖమ్మంజిల్లాయిల్లెందునియోజకవర్గం నుండి శాసనసభకు పోటీ చేస్తున్న శ్రీ కె యల్ నర్సింహారావుగారిది ఇల్లెందు తాలూకా చేతంపూడిగ్రామం వయస్సు 37 సంవత్సరాలు

విద్యార్థి దశలోనే స్కూల్ నువదలి 1942 క్విట్ ఇండియా ఉద్యమ సందర్భంలో సత్యాగ్రహం చేసి జైలుకు వెళ్ళారు 11 మాసాలు జైలు శిక్ష అనుభవించారు

జైలునుండి విడుదల అయిన తరువాత వరంగల్‌లోని ఆంజాంమిల్ వర్కర్సు యూనియన్‌లోను, ఆంధ్ర మహాసభలోను పనిచేశారు అదే సందర్భంలో వీరికి కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఏర్పడింది ఖమ్మంతాలూకా పాలేరు పట్టీలో ఆంధ్ర మహాసభ కార్యదర్శిగాను, కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరుగాను 1946 వరకు పనిచేసి ప్రజల ఆదరాభిమానాలను చూరగొని ఆంధ్ర మహాసభను గట్టి పునాదులపై నిర్మించారు

1945 లో ఖమ్మంజిల్లాలో జరిగిన తెల్దార్‌పల్లి ప్రజల వీరోచితపోరాటానికి నాయకత్వం వహించి అక్కడి జాగీర్దారుల నిరంకుశ దోపిడినిఅరికట్టటంలోను రైతులహక్కులను సాధించడంలోను సఫలత పొందారు

ప్రఖ్యాతిగాంచిన బండి పట్టాల కేసులో ఖమ్మం పోలీసులచే చిత్రహింసలకు గురిచేయబడ్డారు జైలుశిక్ష అనుభవించారు 1947 లో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగాను, నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగాను తెలంగాణాలో జరిగిన సాయుధ తిరుగుబాటులో పాల్గొన్నారు

1952 లోను, 1957 లోను జరిగిన సాధారణ ఎన్నికలలో యిదే నియోజకవర్గంనుండి పోటీచేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు

గత పదిసంవత్సరములనుండి శాసన సభలో సభ్యులుగా ఉంటూ అన్ని సందర్భాలలోను ప్రజల దృక్పథాన్ని అనుసరించి చర్చలలో పాల్గొంటూ నిర్విరామంగా కృషిసల్పారు శాసన సభా కార్యక్రమంలో సమర్థులుగానూ, గట్టి వక్తగానూ అన్ని రాజకీయ పక్షాల వారిచేత గుర్తింపబడ్డారు

ఇల్లెందు తాలూకా రైతుసంఘ అధ్యక్షులుగా ఉంటూ కాలుదారి పోరాటాలను విజయవంతంగా నడిపారు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ సహాయ కార్యదర్శిగాను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులుగాను, ప్రదేశ్ సమితి సభ్యులుగాను పనిచేస్తున్నారు

శ్రీ జి ఎల్లమందారెడ్డి
[మార్కాపురం లోక్‌సభస్థానం]

మార్కాపురం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా లోక్ సభకు పోటీచేస్తున్న శ్రీ గుజ్జల ఎల్లమందారెడ్డి నెల్లూరు జిల్లా కనిగిరితాలూకా నేరేడుచర్లిలో ఒక పేద రైతు కుటుంబంలో జన్మించారు

ఇంటర్ మిడియట్ వరకూ చదివారు హైస్కూలులో, కాలేజీలో చదివేటప్పుడు విద్యార్థి ఉద్యమంలో పాల్గొన్నారు

1942 ఆగస్టు ఉద్యమంలో పాల్గొన్నారు

వెంకటగిరిజమీందారు ప్రాంతంలో వున్న నెట్టేవాకిరి, నిర్బంధాలు లంచాలు, జులుములనుచూసి స్వతంత్ర భావాలుగల శ్రీ ఎల్లమందారెడ్డి సహించలేక పోయారు తల్లిదండ్రులు ఉద్యోగం చేయాలని కట్టుబడ్డప్పటికీ శ్రీ ఎల్లమందారెడ్డి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేయదలచారు

1947 లో కందుకూరు డివిజన్‌లో శ్రీ ఎల్లమందారెడ్డి రైతుసంఘ నిర్మాణానికి పూనుకొని అధిక పన్నులు, కంచెలపుల్లరి, ఫారెస్టు ఆఫీసర్ల నిర్బంధాలకు వ్యతిరేకంగా అనేకమంది యువకులను కలుపుకొని పోరాటాన్ని సాగించారు 1948 లో ఆ జిల్లాలో చరిత్రాత్మకమైన రైతు యాత్రను నడిపారు కానిఅధికారంలో వున్న కాంగ్రెసు భూతం రైతుల కోర్కెలను నెరవేర్చడానికి బదులు రైతునాయకులపై నిర్బంధ విధానానికి పూనుకొన్నది అందుచే శ్రీఎల్లమందారెడ్డి మద్దుగుర్తర సంబల్సరాలపాటు రహస్య జీవితం గడపవలసి వచ్చింది

రహస్య జీవితం నుండి బయటకు వచ్చినతరువాత 1952జనరల్ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంనుండి మద్రాసు శాసనసభకు పోటీ చేసి అత్యధిక మెజారిటీతో ఎన్నుకోబడ్డారు మరల 1957 మధ్యంతరపు ఎన్నికల్లో కూడా అదేనియోజకవర్గం నుండి ఆంధ్రశాసన సభకు ఎన్నుకోబడ్డారు

శాసనసభలో శ్రీ ఎల్లమందారెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిశితమైన విమర్శలకు పేరుపొందారు కొంతకాలంనుండి శాసనసభలో ప్రతిపక్ష ఉపనాయకుడుగా కూడాఆయన వ్యవహరిస్తున్నారు

ప్రస్తుతం శ్రీ ఎల్లమందారెడ్డి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడుగా కూడా బాధ్యతలను నిర్వహించుతున్నారు

శ్రీ మాదల నారాయణస్వామి
(ఒంగోలు లోక్‌సభ స్థానం)

ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుఅభ్యర్థిగా లోక్ సభకు పోటీచేస్తున్న శ్రీ మాదల నారాయణస్వామి గుంటూరు జిల్లా కమ్యూనిస్టు నాయకులలో ఒకరు

వీరి స్వగ్రామం ఒంగోలు తాలూకా మేదపాడు విద్యార్థి దశనుండీ అభ్యుదయ భావాలు గలవారు కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎమ్ ఎ ప్యాసై, ఆతరువాతకమ్యూనిస్టుపార్టీ,రైతుసంఘ కార్యకలాపాల్లో శ్రీ నారాయణస్వామి తన పూర్తికాలాన్ని వినియోగించుతున్నారు

ప్రభుత్వం అనుసరించిన దారుణ నిర్బంధ విధానాలనుండి ప్రజా ఉద్యమాలను కాపాడేందుకు మూడున్నర సంవత్సరాల పాటు రహస్య జీవితం గడిపి నిన్నో కష్టనష్టాలకు గురయ్యారు నిర్బంధ విధానానికి వారి కుటుంబం కూడా ఎన్నో ఇక్కట్లు పాలైంది ఆనాటి ప్రభుత్వ హత్యాకాండకు వీరి సోదరులలో ఒకరు బలైనారు

1954 లో జరిగిన జనరల్ ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గము నుండి పోటీచేసి మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యారు

కృష్ణానదీ జలాలను ఒంగోలు పంటి మెట్ట ప్రాంతాలకు దక్కకుండా దక్షిణాదికి తరలించుకొని పోవాలనే కాంగ్రెసు నాయకుల కుట్రలకు వ్యతిరేకంగా రాష్ట్ర మంతటా చెలరేగిన ఉద్యమానికి ఒక నిర్మాణ స్వరూపాన్ని యివ్వడానికి శ్రీ నారాయణస్వామి ఒంగోలులో రాష్ట్ర సందికొండ మహాసభను ఏర్పాటు చేశారు అప్పటి నుంచి ఆ మహాసభకు కార్యదర్శిగా కూడా పనిచేశారు

గుంటూరుజిల్లాలో రైతు ఉద్యమానికి, కౌలుదార్ల ఉద్యమానికి శ్రీ నారాయణస్వామి నాయకత్వం వహించి అనేక పోరాటాల్లో పాల్గొన్నారు

శ్రీ నారాయణస్వామి ప్రజా ఉద్యమాల నిర్మాణంకోసం పదిహేనువేల రూపాయలతరకూ విరాళం యిచ్చారు

గుంటూరుజిల్లా రైతుసంఘ అధ్యక్షుడుగా, కమ్యూనిస్టుపార్టీ ముఖ్య కార్యకర్తగా ఆయన ప్రస్తుతం కరువు పరిస్థితులపై దారుణమైన లాఠీచార్జి జరిగినందుకు నిరసనగా మద్రాసు ఇంజనీరింగు కళాశాలలో జరిగిన విద్యార్థి సమ్మెకు శ్రీ పుల్లారెడ్డి నాయకత్వం వహించారు అధికారులు శిక్ష వహించి శ్రీ పుల్లారెడ్డిని కాలేజి నుండి వెళ్ళగొట్టారు

పుల్లారెడ్డి మార్క్సిస్టు సాహిత్యం చదివారు దేశానికి స్వాతంత్ర్యంతో పాటు సోషలిజాన్ని సాధించడం అవసరమని విశ్వసించారు అధికారుల నిరంకుశత్వానికి తన విద్యార్థి జీవితం ఆహుతి అయి ప్పటికీ వెనుదీయలేదు 1941 లో మదనపల్లిని కేంద్రంగా చేసుకొని రాయలసీమ ప్రాంతంలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారు

ఆ తరువాత దశలో శ్రీ పుల్లారెడ్డి కర్నూలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో జరుగా నియమించబడి రైతులను వారి సంఘాల్లో సంఘటితపరచడంద్వారా కృషి చేయడం ప్రారంభించారు ఈ సంఘర్షణలో ఆయన అనేకసార్లు అరెస్టు చేయబడ్డారు

1944 లో జిల్లా రైతుసంఘ అధ్యక్షుడుగానూ, జిల్లా పార్టీ కార్యదర్శిగాను ఎన్నుకోబడి ఎనిచేస్తున్నారు

విద్యాసంపన్నుడు, ఉత్సాహంగల యువకుడు, రైతు సేవకుడుగా ఆ జిల్లాలో పేరుపొందారు 1945 లో జరిగిన ఎన్నికల్లోనే కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా మద్రాసు శాసనసభకు పోటీ చేశారు

ఆనాటినుండి రైతు సంఘంలో ఆయన పనిచేస్తూనే వున్నారు 1948 లో ప్రారంభమైన ప్రభుత్వ నిర్బంధవిధాన ఫలితంగా కొంతకాలం అజ్ఞాతవాసం గడిపి, ఆ తరువాత అరెస్టు అయ్యారు 1951 వరకూ డిటెన్షన్‌లో వున్నారు

1952 జనరల్ ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గంనుండి కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీచేసి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు

శాసనసభలో శ్రీ పుల్లారెడ్డి సంచలనాపటిమగల వక్తగా పేరుపొందారు

ఆ నాటినుండి నేటి వరకూ విరామ మెరుగక కర్నూలుజిల్లాలో కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు

ప్రస్తుతం శ్రీ పుల్లారెడ్డి కర్నూలు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగానూ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడుగా నూ బాధ్యతలను నిర్వహిస్తున్నారు

నాయకుల పర్యటన
విజయవాడ, ఫిబ్రవరి 8

శ్రీ మోటూరు హనుమంతరావు

పర్చూరు నియోజకవర్గం చెరుకూరులో ఈ నెల 7 వ తేదీ సాయంత్రం 6 గంటలకు జరిగే బహిరంగ సభలో విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ మోటూరు హనుమంతరావు గారు ఉపన్యసిస్తారు ఆరాత్రి 9 గంటకు పెదారెడిపాడు సభలో కూడా ఉపన్యసిస్తారు

చిత్రజగత్తు

కళాకారుడి స్వేచ్ఛా, ప్రతిబంధకాలు

కళాకారుడి సాంఘికపాత్ర గురించి మనం శాస్త్రీయంగా ఆలోచించేటప్పుడు ఆదర్శ దృష్టితో ఆలోచిస్తాం నిసాయన చేత్తెలు నీరూ, రాగీ, గంధకమూ, ప్రాణవాయువూ మొదలైన వాటి గుణాలను నిర్వచించే టప్పుడు పరిశుద్ధమైన ద్రవ్యాలనే దృష్టిలో ఉంచుకుంటారు కానిఇవేప్రకృతిలో నిమ్నోన్నతంగాదొరకవు అదేవిధంగా కళాకారుడు వాస్తవజీవితంలో అనేక ప్రతిబంధకాలకు లోనై కళా సృష్టి చేసాడు ఇందులో కొన్ని వ్యక్తిగతమైనవి కొన్ని ఆయాకళల స్వభావాన్ని బట్టి ఏర్పడేవి మరికొన్ని జీవితం తెచ్చిపెట్టేవి

వ్యక్తిగతంగాఏర్పడే ప్రతిబంధకాలే ఎన్నో విధాలుగా ఉంటాయి కళాకారుడి అనుభవమూ, ప్రపంచజ్ఞానమూ, సాంఘిక శక్తుల అవగాహనా క్రమంగా పెరిగే అవకాశం ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు పరిమితంగానే ఉంటాయి వాటికి సమగ్రత అంటూ ఉండదు అనుభవం చీకటిలో దీపంలాంటిది దీపం ఉంచోట అంతా బాగానే కనిపిస్తుంది దానికి దూరంగాఉండేవి అస్పష్టంగా ఉంటుంది మరీ దూరంగా ఉండేది బొత్తిగా కనిపించదు

ఈ లోపాన్ని కళాకారుడు కొంతవరకు ఇతరుల అనుభవాన్ని అరువు తెచ్చుకొని పూడ్చుకుంటాడు ఇతరుల అనుభవాలంటే, ఎవరి అనుభవాల్ని మించాయి వీటిని ఆకళించేవారిపట్ల నైనా తామంతా ఒకే ప్రజ,

ఏజంట్లు కావలయును

మా ఆనియన్ సైకిల్స్ కుట్టుమిషన్లు వంకాలు మరియు రేడియోలకు ఏజెంట్లుగా నుండి మీ ఖాళీ సమయంలో పెట్టుబడి లేకుండా రు 300/- నుండి రు 500/ ల వరకు సంపాదించవచ్చును ఇంగ్లీషులో వ్రాయండి

ASIAN ENGINEERS (India)
P B No 52 LUDHIANA

రెడ్డిస్ సిరా

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి తాలూకా టౌనుకొక డీలరుకావలెను రు 25/- డిపాజిటు కట్టగలిగినవారే వ్రాయండి
ఎహెచ్ వి రెడ్డి అండ్ కో,
గూడూరు నెల్లూరుజిల్లా

నెర్వీటాల్

నరముల బలహీనతకునూ రక్త పోటుకున్నూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది
8 ఔ సిసా 5 75 పోస్టేజి రు 1 75
ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ 2

అష్టగ్రహ కూటమి పేర ప్రజలను పీడించే మూఢనమ్మకాల కూటమి

అది 1910 ఇప్పటికి అర్ధ శతాబ్దం నాటి మాట ఆ సంవత్సరంలో తోకచుక్క కనిపించింది ఏదో మహా ప్రళయం ముంచుకు వస్తుందని ప్రజలలో అలజడి పుటింది

ఆ పటికి ఇంతి శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి పొందలేదు హేతువాద దృక్పథ వ్యాపించలేదు దేశమంతటికవలెనే ఆంధ్రదేశం చాలా వెనుకబడిఉంది అన్నీ మూఢ నమ్మకాలే సూర్య చంద్ర గ్రహణాలకు కారణం రాహు, కేతువులనే సర్పాలు మింగటమేగనీ, కలరా, మశూచి మొదలైన జాడ్యాలకు అమ్మవార్లు కారణమనీ అంధ విశ్వాసాలు వ్యాపించి ఉన్న రోజులవి దయ్యాలు, భూతాలు, మంత్రాలు తంత్రాలు నిత్య జీవిత విషయాలుగా ఉండేవి ప్రజల ఈ అజ్ఞానం మీద భూత వైద్యులు, జ్యోతిష్కులు, మంత్రగాళ్ళు, తంత్రగాళ్ళు వ్యాపారం చేసుకొనేవారు

ఈ నాడు మంచి ఎవరిని నవయుగాంధ్ర మహా పురుషులని కీర్తించి పూజిస్తున్నామో అట్టి కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు గారు ఈ మూఢ నమ్మకాలను ఎదిరించి నిర్మూలించడానికి ఆనాడు మహోద్యమం నడిపారు ఈ నమ్మకాలకు ఎట్టి ఆధారంలేదని నిరూపించి ప్రజల అజ్ఞానాన్ని పారద్రోలారు

1910 లో తోకచుక్క గురించి అలజడి ఏర్పడినప్పుడు ప్రజలలో వ్యాపించిన ఈ మూఢ నమ్మకాన్ని ఎదుర్కొనడానికి బదులు ఆనాటి పండితులు ఈ మూఢ నమ్మకాలను బలపరచుతున్నందుకు మహాకవి గురజాడ అప్పారావు గారు ఇలా నిరసించారు

అరుదుగా మినుచప్పరంబున
చొప్పు తెలియని వింత పొడమగా
చన్న కాలపు చిన్న బుద్ధులు
బెదిరి ఎంచిరి కీడుగా

కవులు కల్పన కిలిమి సెన్నొ
వన్నెచిన్నెలు గాంచు వస్తువు
లందు వెర్రి పురాణగాథలు
నమ్మజెల్లునె పండితుర్!

తోకచుక్క తన పరిధిలో భ్రమణం చేయాలంటే ఎన్నో సంవత్సరాల కొకసారి కన్పించుతుందని తోకచుక్క గురించిన యదార్థ విషయాన్ని అప్పారావు గారు ఇలా వివరించారు

'దూరబందువు యితిడు భూమికి
దారిబోవుచు చూడవచ్చెను
డెబ్బడెనుబదివేండ్ల కొకతరి
నరుల కిన్నులయందువై

అంతెకాని రవంతయైనను
వంతసేగతి కూర్చదేనే
లువనేరిమి ంతు యిది మన
నింగితోడవయి వ్రేలుచున్

తెగులు కిరవని కితల పన్నుచు
దిగులు చెందుటదేటి కార్యము?
తలతునేది సంఘటించ్రదిణ
ప్రయాణ ఎతాకి గాన్"

అవిద్యవలను, అజ్ఞానంవలన ప్రజలలో వ్యాపించిన మూఢ నమ్మకాలను ఎదుర్కొనడం తన కర్తవ్యంగా భావించి గురజాడ మహాకవి అర్ధశతాబ్దం క్రిందనే విద్యావంతుల విధ్యుక్త ధర్మం ఏమిటో ఒరవడి పెట్టారు ఆనాటి ఛాందసులను తూర్పార బట్టారు విజ్ఞాన వికాసాలను కిల్గించారు తోకచుక్కను సంఘ సంస్కరణ విజయ ఎతాకిగా భావించుతున్నానని దమల్కరించారు నిజంగానే ఆ నాడు సంఘ సంస్కరణ మహోద్యమం తెలుగు దేశంలో పెల్లుబికింది!

కందుకూరి పోరాటం

ఆనాటి సంఘ సంస్కరణ మహోద్యమానికి నాయకత్వం వహించిన కందుకూరి వీరేశలింగం పంతులుగారు బూజుపట్టిన సాంఘిక దురాచారాలతో పాటు అజ్ఞానంవలన ప్రజలలో పాతుకొనిపోయిన మూఢ నమ్మకాలనుకూడా పెకలించి వేశారు

గొడు అమావాస్యరోజున బయలు దేరి వెళ్ళి ఉద్యోగంలో చేరి జీవితమంతా అప్రతిహతంగా ముందుకు సాగారు అమావాస్యరోజున బయలు దేరి వెళ్ళకూడదని, వెళితే ఎనులు కావని చెప్పే మాటలు బూటకాలని నిరూపించారు ఇం దూలానికి తేనెపట్టు పట్టినప్పుడు, ఆ టిచెట్టు ఈశాన్యదిక్కున కొలవేసినప్పుడు యజమానికి అరిష్టమని చెప్పకాంతులు చేయించవలసిందని కుపండితులు ఎందరు ఎన్ని చెప్పినా నిరాకరించి, అవన్నీ మూఢనమ్మకాలని నిరూపించారు శకునాలు కేవలం మనోదౌర్బల్యం సూచనలని రుజువు చేశారు ప్రకృతిరహస్యాలు గ్రహించుకోలేని స్థితిలో మానవుడు అందులో ఏదో మహాత్మ్యం దని భావించడం సహజం కాని ప్రకృతి రహస్యాలను తెలుసుకున్న తరువాత కూడా అదేభావాలను కల్గిఉంటే, అవి మూఢ నమ్మకాలనీ ఇవి సమాజ వికాసానికి సంకెళ్ళుగా పరిణమిస్తాయని ఆయన ప్రబోధించారు అటు జాడ్యాలు వ్యాపించడానికి అసలు కారణాలు తెలియని ప్రజలు అమ్మవారి జాతరలు, కొలుపులు, జంతుబలులు సాగించుతున్నపుడు మాసికి జాడ్యాలకు బలహీతలకు దెయ్యాలు భూతాలు కారణమని భయం అలజడి దుత్తునుపుడు చితంతువులు ఎదురైతే పనులు చెడిపోతాయని శకునం కుంటూ న్నప్పుడు తోకచుక్క కనిపిస్తే ప్రళయం ముంచుకొస్తుందని భయోత్పాతం వ్యాపించినప్పుడు ఆరోజుల్లో కందుకూరి వీరేశలింగం పంతులుగారు గురజాడ అప్పారావుగారు మొదలైనవారు వాటిని ఎదుర్కొనిపోరాడే మన ప్రజలు ఈనాటి కేస్థితిలో ఉండేవారు?

విజ్ఞాన సాధనాలతో అజ్ఞాన వ్యాప్తి

కాని అరశతాబ్దం గడిచిన తదుపరి ఈనాటికి ఆంధ్రవిశ్వాసాలను పటుకొనివేలాడడం, ప్రజా విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి కృషి చేయడం బదులు అజ్ఞానాన్ని మూఢ నమ్మకాలను పెంచి పోషించడం సర్గుచేటైన విషయం రేడియో, శాస్త్రీయ పరిశోధనలకు, మానవ విజ్ఞానానికి ఫలితం శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానానికి చిహ్నం ఈ సాధనాన్ని ఆదిమ సమాజంలో మానవుడు ప్రకృతి గురించి ఏ అభిప్రాయాలు పడ్డాడో ఆ అభిప్రాయాలను ప్రసారం చేయడానికి వినియోగించడం ఘోరం కాగా! (ఆకాశవాణి నేడు శాస్త్రీయ విజ్ఞానానికి విరుద్ధమైన అనేక విశ్వాసాలను, నమ్మకాలను ప్రసారంచేస్తూంది)

విద్యుచ్ఛక్తి, రోటరీ యంత్రం, న్యూస్‌ప్రింటు మొదలైనవన్నీ మానవ విజ్ఞానానికి, శాస్త్రీయ పరిశోధనలకు చిహ్నం ఈ విజ్ఞాన పరికరాల సాయముతో మూఢ నమ్మకాల ఉద్యమాలు, అంధ విశ్వాసాల "పునరుద్ధరణ" కార్యక్రమాలు సాగించడం ఎంతో వైపరీత్యం! దేశంలో నూటికి 80 మంది అవిద్యలో ఉన్నారు అజ్ఞానంలో ఉన్నారు ఆదిమ మానవుడు ఉన్న పంకుచిత మానసిక స్థితిలో ఉన్నారు ఈ స్థితిలో విజ్ఞాన ప్రబోధం, సామాజిక చైతన్యం కల్గించడం ప్రజాశ్రేయస్సు కోరేవారి అందరి కర్తవ్యం కాదా?

ప్రజలలో అజ్ఞానాన్ని తొలగించాలని, వారిలో శాస్త్రీయ విజ్ఞానాన్ని వ్యాపింపజేయాలని ప్రధాని నెహ్రూ వంటివారు నిత్యం ప్రబోధించుతున్నారు మరొకవైపున సోవియట్ రష్యా మొదలైన దేశాలు గ్రహాంతర యానానికి వెలుగుబాటు పరుస్తున్నారు కాని మనదేశంలో సితిఏమిటి?

ఈ భయోత్పత్తికి ఎవరు బాధ్యులు?

అష్టగ్రహకూటమి గురించి కొన్ని పత్రికలు, కొందరు పూర్వాచార పరాయణులు గత అనేక నెలలుగా చేసిన ఆ ప్రచారం,అనవసర ప్రచారం చూస్తే మనం ఎంతో వెనుకబడి ఉన్నామో బోధపడుతూంది

విజయవాడలో ఏమి, ఊరూరా యింటింటా తలుపులపై నామాలు! రాత్రిపడితే తలుపులు తీయడానికి భయం! ఎప్పుడు ప్రళయం విరుచుకుమీదపడుతుందోనని స్త్రీలు, ఎల్లల భయోత్పాతం ఇది ప్రజలలో కొంత భాగమే కావచ్చు కాని ఇంత భయోత్పాతం కల్గించింది ఎవరు?

అష్టగ్రహకూటమిని శాస్త్రీయ పరిశీలన దృష్ట్యా వివరించవచ్చు సూర్య చంద్ర గ్రహణాలు కల్గినప్పుడు వాతావరణంలో వచ్చే మార్పులను విప్పి చెప్పినట్లే ఈ కూటమి వలన ఏర్పడే ద్వయానవు వాతావరణ మార్పులను చెప్పవచ్చు అంతేకాని ఈ యజ్ఞాలు యాగాలు, శాంతులు ఏమిటి? ఇవి అష్టగ్రహ కూటమిని ఏర్పడకుండా చేసాయా? చేయలేవు దా! అయితే ఈ గందరగోళమంతా దేనికి? దుష్ఫలితాల నివారణకా? అదిగో అక్కడే ప్రజలను తప్పుదోవలు పట్టించే ప్రచారం నేడు విపరీతంగా సాగింది అంధ విశ్వాసాలుఅక్కడేపనిచేశాయి ప్రజలకు శాస్త్రీయ పరిశీలనాదృష్టి కల్గించడానికి బదులు, వారిలో భయహేతువును తొలగించడానికి బదులు వారిలో మూఢనమ్మకాలను పెంచారు ఎత్రికలలో "మా తాయీదు కిట్టుకుంటే మీకు అష్టగ్రహకూటమి ఫలితాలు అంటవు 'అన్న వ్యాపార ప్రకటనలకు ఈ యజ్ఞాలు, యాగాలు, హోమాలు చేసేవారికి తేడా ఏమిటి? ఈ క్రతువుల గురించి పుటలకు పుటలు వార్తలు ప్రకటించేవారికి తేడా ఏమిటి? ఇది ప్రజల అజ్ఞానంమీద వ్యాపారం చేయడం కాదా? ఇవన్నీ ప్రజలమనోనిబ్బరాన్ని సడలించడానికి తోడ్పడలేదా? లేకపోతే యిళ్ళ తలుపుమీద ఈనామాలు వ్రాసుకొనే ఎచ్చినమ్మకం ఎందుకు వ్యాపించింది? రాత్రి పడితే తలుపులు తీయకుండా బిగించుకొని కూచునే ఎతికి మనస్తత్వం ఎవరు కల్గించారు? ఎవరు దీనికి బాధ్యులు?

వాస్తవమేమంటే విజ్ఞాన ధనులమని చెప్పుకొనే కొందరు ప్రతికాసంపాదకులు మొదలుకొని, తాయీదులు అమ్ముకొని నాల్గుడబ్బులు గడించుకున్న మంత్రతంత్రగాళ్ళవరకూ దీనికిబాధ్యులని చెప్పవలసి ఉంటుంది ఇది సిగ్గుచేటైన విషయం

ప్రజాశ్రేయోభిలాషుల కర్తవ్యం

ప్రజలలో, అవిద్యను అజ్ఞానాన్ని తొలగించి వారిలో విజ్ఞానవికాసం, సంస్కారం కల్గించడానికి, తమ జీవితాలను ధారపోసిన మహనీయులకు నిజమైన వారసులుగా ఉండాలనుకొనే వారందరూ ఈఎచ్చినమ్మకాల వ్యాప్తిని అరికట్టాలి

ఏదో ప్రళయం ముంచుకువస్తుందన్న మాటకు ఎట్టి ఆధారంలేదనీ, ప్రకృతి ఉత్పాతాలు సహజమేననీ వివరించాలి ప్రజలలో ఈ అష్టగ్రహ కూటమి పట్ల భయోత్పాతాన్ని తొలగించాలి శాస్త్రీయ పరిశీలన దృష్టిని కల్గించి వివరించాలి

— పట్టాభి

ఆఫీసు మార్పు

'విశాలాంధ్ర' సంపాదకవర్గమూ
స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు కార్యాలయమూ
జనవరి 28వ తేదీ నుండి
నూతన భవనములోకి మార్చబడినవి
ఫోన్ నెంబర్లు
సంపాదకవర్గం 376
స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు 1336
అడ్రసు మొగల్రాజపురంరోడ్ మాచవరంపోస్టు విజయవాడ-4
★
విశాలాంధ్ర సర్క్యులేషన్,
అడ్వర్‌టైజ్‌మెంటు సెక్షన్లు,
విశాలాంధ్ర ప్రచురణాలయమూ
ప్రస్తుతం వున్నచోటనే వుంటాయి
అడ్రసు బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ 2
ఫోన్ 39, 39 A

శుద్ధమైన
ఆయుర్వేద
మందుల కొరకు
నమ్మకముంచి
ఆధారపడతగినది

సాధనా ఔషధాలయ

ఢక్కా
(ఇండియా అంతటా బ్రాంచీలు కలవు)
36, సాధనా ఔషధాలయరోడ్
సాధనా నగర్ కలకత్తా 48

శుద్ధమైన ఆయుర్వేద
ఔషధముల సంస్థలలో
మిక్కిలి పెద్దది

కలకత్తా సెంటరు: డా॥ నగేష్‌చంద్రఘోష్ యం బి యస్ (కలకత్తా) ఆయుర్వేదాచార్య
ఆంధ్రప్రదేశ్‌లో సోల్ ఏజెంట్లు: శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీమార్ రేపల్లె
బ్రాంచీలు: 595 ఫోర్‌ఫోర్ పతంగి బిల్డింగ్ సద్దాంబర్‌బజార్ హైద్రాబాద్
10/19 రాంగోపాల్‌స్ట్రీట్ - విజయవాడ - 1

సింహళ కుట్రలో మరొక వ్యక్తి అరెస్టు

కొలంబో, ఫిబ్రవరి 2

సింహళ ప్రభుత్వంపై తలపెట్టిన కుట్ర సందర్భంలో డి జె యఫ్ డి బియనాగె అనే సింహళ సివిల్ సర్వీస్ అధికారిని ఈవేళ అరెస్టు చేశారు

ఈ కుట్ర విషయమై దర్యాప్తు నేటికి ఆరురోజులుగా సాగుతూంది

ఇంతవరకు సైనిక, పోలీసుశాఖాధికారులు మాత్రమే కొంతమంది అరెస్టయ్యారు సివిల్ సర్వీస్ అధికారి అరెస్టు కావడం ఇదే ప్రథమం ఈయన కూర్పు రాష్ట్రంలో ప్రభుత్వ ఏజెంటుగా ఉండేవారు ఈయనతోకలిపి ఇప్పటికి 15 మంది కుట్రదారులు అరెస్టయ్యారు

కుట్రదారులలో ఒకరైన మాజీ నౌకా సర్వసేనాని రియర్ అడ్మిరల్ రాయ్సెడి వెల్ల ఇంకా పట్టుబడలేదు

మాస్కో-దక్షిణ ధ్రువప్రాంతాలమధ్య విమానయానం

మాస్కో, ఫిబ్రవరి 2

అంటార్కిటిక్ ప్రాంతానికి వెళ్ళిన రెండు సోవియట్ టర్బో-జెట్ విమానాలు తిరిగి నేడిక్కడికి చేరుకోవడంతో, మాస్కో-దక్షిణధ్రువప్రాంతాల మధ్య నిత్యమూ విమాన ప్రయాణాలు సాధ్యమని రుజువైందని "టాస్" ప్రకటించింది ఈ విమానాలు డిసెంబరు 15న మాస్కో నుండి బయల్దేరి దక్షిణ ధ్రువపరిశోధన కేంద్రమైన "మిర్నీ" వద్ద నెలరోజులుండి తిరిగి ఇప్పుడు చేరుకున్నాయి

చిత్రజగత్తు

(5వ పేజీ తరువాయి)

లాగు చేసకోవడం వెకటికలంలో తిక్కిన సోమయాజీ, పోతన్నా మొదలగువారలను పెట్టుబడిదారు సహాయంతోనే ప్రచారం చేసుకోలేదు అయినా, వారి రచనలుప్రజాదరణకాకట మేగాక ఇంకా నిలిచికూడా ఉన్నాయి

మొగటి పద్ధతి కేవలం కళాకారుడు ఒక్కడే చేయగలదికాగా కళలు ఏనాడూ నిష్ఫలాలు కాలేదు, తేలేవు కాని విప్లవకరమైన సంఘటనలను అవి బలపరచవు అందుకుగాను ప్రతికళాకారుడూ కృషిచేయవలసిందే కాని పైచెప్పిన రెండు పద్ధతులమధ్య వైరుధ్యం ఏమీలేదు

కాంగ్రెసు పాలనలో దుస్థితి

(6వ పేజీ తరువాయి)

విద్యార్థులకు మాత్రమే మన ప్రణాళిక కలిగిస్తుంది అంటే 1965-66 నాటికి ఇప్పటికన్నా అదనంగా చేర్చుకొనే విద్యార్థుల సంఖ్య కేవలం 120 అన్నమాట 1965 66 నాటికి దేశంలోని పాలిటెక్నిక్‌లోని విద్యార్థుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ వాటా 6 9 శాతమే నన్నమాట 1961-62 లోనే మన వాటా 9 6 శాతం! 1960 61 లో పశ్చిమ బెంగాల్ తర్వాత మనమే ద్వితీయ స్థానాన్ని ఆక్రమించుకొని ఉన్నాం కాని 1965 66 వచ్చేసరికి మనల్ని దాటి బీహారు, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, పంజాబు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ముందుకు పోతాయి సరే పశ్చిమ బెంగాల్ మనకంటె ఇప్పటికే ముందున్నది ఆ విధంగా అనేక రాష్ట్రాల కంటె మనం ఈ రంగంలోకూడ వెనుకబడి పోబోతున్నాం

పారిశ్రామిక శిక్షణాసంస్థలు

సాంకేతిక నిపుణులను తయారు చేసే సంస్థల్లో పారిశ్రామిక శిక్షణా సంస్థలు మరొకరకం మూడో ప్రణాళికాంతానికల్లా ఇందులోకూడ మన పరిస్థితి అధ్వాన్నం కానున్నది 1960 - 61 లో మన రాష్ట్రంలో ఇలాంటి విద్య సంస్థలున్నాయి వాటిలో ఏటా 2834 మంది విద్యార్థులకు ప్రవేశావకాశమున్నది దేశం మొత్తంమీదఇలాంటివి 167ఉన్నాయి అవి ఎటా 42,136 మంది విద్యార్థులను చేర్చుకొని శిక్షణ ఇస్తున్నాయి సంస్థల్లో ఆంధ్రప్రదేశ్ వాటా దేశం మొత్తంలో 6 శాతం విద్యార్థులవాటా 6 7 శాతం దీంట్లోకూడాఇప్పటికే మనకంటే ఆరు రాష్ట్రాలు ముందున్నాయి మూడో ప్రణాళికాంతానికల్లా ఈ సంస్థల సంఖ్య 218 కి పెరుగుతుందని అంచనా ఇది 90 4 శాతం పెరుగుదల అలాగే వాటిలో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యకూడా 99,984 మందికి పెరుగుతుందని అంచనా అంటే, అది 4137 శాతం పెరుగుదల అవుతుంది సరే, మరి ఈ పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ వాటా ఎంత? మన సంస్థలు 10 నుండి 18 కి పెరుగుతాయి అంటే, 80 శాతం పెరుగుదల వాటిలో చేర్చుకొనేవిద్యార్థులసంఖ్య 2834నుండి 5314 కుపెరుగుతుంది ఈ పెరుగుదల దాదాపు 87 శాతం దేశంలోని మొత్తం పెరుగుదలతో పోల్చుకొంటే, ఆంధ్రప్రదేశ్ పెరుగుదల చాల తక్కువ నేడున్నంతకంటె మరవాటా తగ్గుతుంది అప్పటికి దేశంలో ఉన్న సంస్థల్లో మన వాటా 6 శాతానికి, మొత్తం విద్యార్థుల సంఖ్యలో మన వాటా 5 3 శాతానికి పడిపోతుంది

ఇంతఅధాన్నంగా పరిస్థితులున్నప్పటికీ మన మేదో అద్భుతమైన అభివృద్ధిని అన్ని రంగాల్లో సాధించుతున్నట్లు నమ్మించాలని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది మనం ఇతర రాష్ట్రాల ప్రజలకంటె నేడు వెనుకబడి పోతున్నాము ఇలాంటి తరుణంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు నేల్కొని వాస్తవ పరిస్థితులను తెలుసుకొనవలసిన అవసరమంది

కాంగ్రెస్ సభ్యుల సస్పెన్షన్

కరీంగంజ్, ఫిబ్రవరి 2

కరీంగంజ్‌లోని ఇద్దరు కాంగ్రెస్ వాదులైన శ్రీయుతులు ఇబ్రహీం చౌదరీ, ముస్తేశ్వర్ చౌదరీలను అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేసింది వచ్చే ఎన్నికల్లో వీరు అధికారకాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేయడమే ఇందుకు కారణం

అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ఎన్నికలలో పోటీ చేస్తున్నందుకుగాను బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు 13 గురు కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణాచర్య తీసుకున్నది

టెండరు నోటీసు

సత్తెనపల్లి తాలూకా మేడికొండూరు పంచాయతిలో రు 2,000 లకు ఎస్టిమేటుకు మన్నవ వెంకటేశ్వర్లు ఇంటి వద్దనుండి కుర్రాసీతయ్య యింటివరకు గ్రావెల్ రోడ్డు వేయుటకు, మరియు వరేన కిట్టుటకు పనికి సీలువేసిన టెండర్లు రి10-2 62 సాయంత్రం 3 గంల వరకు ఆఫీసులో తీసుకోబడి అదే రోజు సాయంత్రం 4 గం॥ లకు టెండర్లు తెరువబడును అంగీకరించబడిన 30 రోజులలోగా పనిపూర్తి చేయవలెను దరఖాస్తుతో రు 100 లు ధరావతు చెల్లించవలయును ఇతర విషయములు ఆఫీసు పనిచేయువేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును

పన్నవ శీతయ్య ప్రెసిడెంటు
మేడికొండూరు పంచాయతీ, 2-2-62

ఒక్క రూపాయతో రు 1,25,000 పొందండి

ముగింపుతేదీ 19 3 62 — కె సి చారిటీస్ ఫండ్ (K C Charities Fund) — డ్రా తేదీ 22 4 62

ఫస్టుప్రయిజు రు 1 25 000 లు మొదలు రు 100 ల వరకు
మొత్తం 793 గ్యారంటీ ప్రయిజులు గలవు
1 టిక్కెట్టు రు 1-15 6 టిక్కెట్లు రు 5-15 12 టిక్కెట్లు రు 8-25
18 టిక్కెట్లు రు 12-25 72 టిక్కెటు రు 40 00

ముగింపుతేదీ 16 4-62 — శ్రీ భగవతీ చారిటీ ఫండ్ (S B Charity Fund Dewas) — డ్రా తేదీ 17-5 62

ఫస్టుప్రయిజు రు 50 000 లు మొదలు రు 10 ల వరకు
మొత్తం 789 గ్యారంటీ ప్రయిజులుగలవు
1 టిక్కెట్టు రు 1-15 5 టిక్కెట్లు రు 4-15 11 టిక్కెట్లు రు 8-25
టిక్కెట్లు అమ్ము ఏజంటకు పారములు సప్లయిచేయబడును
ప్రీపెయిడ్ టిక్కెట్ల పుస్తకములు సరసమైన రేట్లకు సప్లయి చేయబడును
శ్రీ భగవతీ చారిటీఫండ్‌కు డిస్ట్రిబ్యూటర్లు కావలెను వివరములకు నేడే వ్రాయండి

అతి రైజుడు చీఫ్ డిస్ట్రిబ్యూటర్సు ది మోడరన్ న్యూస్ ఏజన్సీ
బిసెంటురోడ్డు గవర్నరుపేట విజయవాడ-2

అమ్మకమునకు: ఎన్నికల గైడ్

రాబోయే జనరల్ ఎన్నికలలో పాల్గొనే ప్రతి అభ్యర్థికి వారి ఎజెంట్లకు చక్కటి సూచనలు యిచ్చే ఎన్నికల గైడ్ మీవద్ద అమ్మకమునకు సిద్ధంగా నున్నది

ప్రతి 15 పేజీలు 0-05 నయా పైసలు
15 కాపీలకు తక్కువ లేకుండా ఆర్డరు పంపవలెను

ప్రకటకులు: విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ 2
పీపుల్స్ బుక్‌హౌస్ నెహ్రూరోడ్ హైద్రాబాదు

రాజు మోటార్ స్టోర్సు

ప్రకాశం రోడ్, విజయవాడ-2,

ఫోన్ 1111 గ్రామ్సు EVERGREEN

P B No 399

జీపు లాండ్ రోవర్ స్పేర్‌పార్ట్సు నిపుణులు

అన్నపూర్ణావారి
ఇద్దరు మిత్రులు



నిర్మాత D మధుసూదనరావు BA — దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

EVRAMANA — నవయుగ

సంపాదకవర్గం: మోదూరు హనుమంతరావు (అధ్యక్షుడు) కాట్రగడ్డ రాజగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆర్టుప్రింటర్సు విజయవాడ - 1